RAJSHRI PRODUCTIONS



రాజశ్రీ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్. వారి

విధి (తెలుగు)

నిర్మాత:
తారాచంద్ బర్జాత్యా

★

దర్శకత్వం :
ఏ. సలామ్

సంగీతం : లక్ష్మీకాంత్ ప్యారేలాల్

★

మాటలు - పాటలు : శ్రీ శ్రీ

టెక్నీషియన్స్ :

సాంగ్సు రికార్డింగ్ : వి. శివరామ్, B. A., B. Sc (వాహినీ స్టూడియో, మద్రాసు)

డైలాగ్సు రికార్డింగ్ : ఆర్. కన్నన్ (రేవతీ స్టూడియో, మద్రాసు)

★

ప్రొడక్షన్ మేనేజరు : ఆర్. బాలు

సహాయ దర్శకుడు : వి. యస్. వెంకటేశ్

అసిస్టెంట్ ఎడిటర్స్ : మణి, ముత్తు, నటరాజన్, పురుషోత్తమన్

★

తెలుగు వర్షన్ యస్. ఆర్. సాజ్

★

రిలీజ్

రాజశ్రీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ.

★

ఇతర ఆఫీసులు :

మద్రాసు, కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, గౌహతి, జైపూర్, సికిందరాబాద్, గుంతకల్, బుస్సావల్, జలంధర్ బెంగుళూరు మరియు ఎర్నాకులం

విధి

కథా సంగ్రహం

సంసారం సాగరమువంటిది. కొంతకాలం ప్రశాంతంగా ఉంటుంది. మరుక్షణంలో ఉత్తుంగ తరంగాలతో ఆకాశాన్నందుకొని కల్లోలము రేకెత్తిస్తుంది. ఆ నిర్దాక్షిణ్య కెరటాల తాకిడికి కోట్ల అమాయకజీవులు నిర్మూలమవుతారు. మానవుని మనుగడ తారుమారౌతుంది. ప్రశాంతము, కల్లోలము- యీ రెండున్నూ విధివలయములో విరామము లేకుండా తిరిగే బండిచక్రాలు. విధి ప్రభావమువల్ల అనేక యిక్కట్లకు లోనైన ఒక అభాగ్యుని విషాద గాథయే 'విధి'

గోపాల్ సంగీత విద్వాంసుడు. అనుకూలవతియైన భార్య, రత్నాల్లాంటి ముగ్గురు పిల్లలు. పేద కుటుంబమైనా, వారి జీవితము ప్రశాంతముగా, ఆనందముగా గడిచిపోతూ వుంది. ఋణబాధ ఎక్కువైనది. ఋణవిముక్తి నొందుటకు ఓడమీద ఉద్యోగమునకు కుదురుతాడు గోపాల్. తాననుకొన్నది ఒకటి. జరిగినదింకొకటి. మొదటి ప్రయాణములోనే ఓడ భీకర తుఫానులో చిక్కుకొని మునిగిపోతుంది. గోపాల్ శవము కన్పించలేదను వార్త యింటికి చేరుతుంది. దారిద్ర్యములో మునిగియున్న ఆ కుటుంబము, తిండి తిప్పలు లేక పడరాని బాధలు పడుతుంది. పిల్లలు ఆకలిదప్పులకు అలమటించిపోతారు. పిల్లలుపడే నరకయాతనను చూస్తూ తల్లి హృద

యం పరితపిస్తుంది. పిల్లల్ని మృత్యువాతనుండిరక్షించుటకు నిస్సహాయురాలైన ఆ తల్లి ధనికుడైన ఒక గని యజమానిని వివాహము చేసుకుంటుంది.

గోపాల్ పగిలిన ఓడనుంచి ఆఫ్రికాతీరము చేరుకుంటాడు. మతి భ్రమించిన గోపాల్‌కు, తాను సృష్టించిన భావగర్భితమైన, మధురమైన సంగీతము విన్పిస్తుంది. పాతస్మృతులు స్పృహకు వస్తవి. స్వదేశానికి తిరిగి వస్తాడు. తన గ్రామం మారిపోయింది. అంతా అపరిచితులు. తెలిసినవారు గోపాల్‌ను గుర్తించలేకపోతారు. తన యిల్లు లేదు. భార్య యితరుల అధీనములో యున్నది, పిల్లలు పెద్దవారైనారు. ప్రశాంతముగాఉన్న వారి జీవితాలని భగ్నపరచు టుచితము కాదని గోపాలుని ఆత్మ ఘోషించింది. గోపాల్ అజ్ఞాతముగా దాగిపోతాడు.

విధి వలయము తిరుగుతూనే ఉంటుందిగా. గోపాల్‌ని అజ్ఞాతమునుంచి బయటికి లాగింది విధి. కల్లోలము, భీకర ప్రళయము మరల రేకెత్తినది.

యీ ప్రళయ తాండవములో ఎవరు ఆహుతియైనారు, "విధి" చిత్రాన్ని చూస్తే తెలుస్తుంది.

★

★ పాటలు ★

నెం 1

రచన ;శ్రీ శ్రీ పాడినవారు:పి.బి. శ్రీనివాస్_ ఎస్. జానకి_జేసుదాస్

సమయం ప్రశాంత రాత్రి
నీ పూలపాటలాగే-మధురం ఈ రేయి!
జాబిల్లి నవ్వులాగే
నాలోని తలపు నీదే-మధురం ఈ రేయి!
తమిదీరు రీతి నాచే-పాడించె నీ పదాలే!
కమలమ్ముగా నెమ్మోమే-నయనాలలోన తేలె!
నవనవ వసంతలీల-కొనియాడ యుగయుగాలే!
మధురం ఈ రేయి!

నీ పాట నా విపంచి-కావించి పాడినాను!
దీవించ జాలు ప్రేమ-ఏనాడొ పొందినాను!
అందాల కాంతిసోన-గాఢాంధసీమయైనా! మధురం ఈ రేయి!
మమకార సాగరాన-కనరాని భావమాల!
స్నేహాల భావతోనే-నెలపాటు చేయుకాదా!
ఎడబాటు సైపలేని-దంపతుల ప్రేమ రీతి! మధురం ఈ రేయి!
నీమోము చందమామ-మన యిల్లు స్వర్గసీమ!
సంసార మీ జగాన-సౌందర్య ధామమాయె!
శాంతించె కన్నుదోయి-మదిలోన నిండెహాయి!
మధురం ఈ రేయి!

నెం, 2

రచన - శ్రీ శ్రీ పాడినది - పి. సుశీల & కోరస్

ఆ సముద్రం మాటున-గుజ్జాలున్న బజారున
ఏదైనా కొని రాలేరా?
గుజ్జాలనీ నాకేలా? బాబా ఇంటికి రారాదా?

నువు పరదేశం ఏగినపుడే-మరి నాగాధలు భారములే
ఎదయే వేదన కెరకాగా, నెలవే చీకటి చెరకాగా-
తారలు, చంద్రుడు నానీడ, ఈ వాకిళ్లూ ఈ గోడ -
ఎపుడెపుడని అడిగాయి మరి-ఎపుడీ శోష తీరుమరి
ఎప్పుడవుతుందో నీ రాక-బాబా యింటికి రారాదా?
ప్రేమ జోలయే లేదాయె-ఏమో నిదరే రాదాయె-
ఆట సరుకులే లోటాయె-ఆరాటాలే జోరాయె-
జేబు బాగా ఖాళీలే వచ్చేది దీపావళిలే
ఇక మాకెందుకు ఈఫోటో? తప్పక నీవు రాలేవో?
వచ్చి మమ్మే విడరాదే? బాబా యింటికి రారాదా?
లేఖని చెప్పను తంతి యిది-అందాల చేమంతి యిది -
దూరానున్నా నీలోనా-నీ చెలిమాట మరసేనా?
గుమిగూడే యీ యాతనలే-నువ్వొస్తేనే తీరాలే-
దారే దొరకని సమయాన-లేత మనసులు శ్రమకేనా?
నిన్నే తలిచా మనసారా-బాబా యింటికి రారాదా?

నెం. 3

రచన - శ్రీ శ్రీ పాడినది - పి. బి. శ్రీనివాస్

శిలయైననూ ఫలమైననూ - దేవుని సంతకమే
కలయైననూ నిజమైననూ - నరజాతి జాతకమే
లోకాలనే శాసించులే - కనరాని ఆగతయే
ఆకాశమే నీలాలతో - రాసేను తలరాతయే!
కన్నీటిలోనే వడగళ్ళుగా కడగళ్ళు కరిగేనులే
ఏ న్నీటివాన మరుభూమిలో-చిరునవ్వు కురిసేనులే ఔనులే
ఆనందమూ ఆవేదన-ఆడించు నాటకమే!
కలయైననూ నిజమైననూ-నరజాతి జాతకమే!
క్షణ భంగురం ఈ జీవితం - ఏనాటికే మాయెనో

ఋణబంధమే మంగళసూత్రమై-ఈనాడు తెగిపోయెనో భారము
కడుభారము సంసారము! కథవోలె బూటకమే!
కలయైననూ నిజమైననూ - నవజాతి జాతకమే!
నీ రక్తమే నీ మోమునే - గుర్తించ లేదాయెనే
నీ జోలతోనే, నిదురించు తీగ - నీనీడ కాగోరెనే నేటికి
విధినీడయై వెంటాడెనే-అది నీ పురాకృతమే!!

నెం. 4

రచన - శ్రీ శ్రీ పాడినది - S. జానకి & కోరస్

ఆడెనే వసంతలోకం పాడెనే
ఆశతీర పంచుకుందాం పంటలే
మనదే లోకం మనసే పొంగే ఆనందం
అమృతానంద ధారతో యింపారెనే ॥ఆడెనే॥
చల్లని పాటలోతుల (తూగే)
కోరిక యేదో రగిలేనే
కాళ్ళేలేని పేదల ఓదార్చే వారెవరోయి
దాని రేపు నేటికోసం మారదే
ఆశతీర పంచుకుందాం
మందారాల గనిలోని
పూదేనె ఒలికిందోయి-చిరునవ్వాలికే చిన్నారి
పొరుగున ఏడ్చే పొన్నారి
కాన కోనలందు-సౌఖ్యం పండెనే ఆశతీర॥

నెం. 5

రచన - శ్రీ శ్రీ పాడినది - పిఠాపురం నాగేశ్వరరావు

రండీ జడవొద్దు-
ఓ కలవాళ్లూ- పేదోళ్లూ-ఇక
పెళ్లంటే జడవద్దు-
ఆడోళ్లూ-మగవాళ్లూ-ఇక పెళ్లంటే జడవొద్దు-

డోకా అయితే వాపస్‌పైసా- గ్యారంటీ ఇదిమీకు
ఓ చినవాళ్లూ. పెదవాళ్లూ- ఇకపెళ్లంటే జడవద్దు-
పెళ్లెపుడైనా చేయించానా -మళ్ళ జన్మయినా అదే జోడా-
మీరెపుడైనా నన్నే చూడ- నమ్మిమీరే వాడకపోరా-
ముఖునుల్ చౌక్కా కప్పిన పక్కా ఊదారంగులమగవాళ్లు
ఆనాడు బ్రాంబే యీనాడుపూనా, అయిన మరీపెళ్లిఘరాన-
అయినా మరీ చెలి జరూరే-ఆ బొంబాయి ఆ పూనా
అయినా మరీ చెలి జరూరే-మీకు ఛాన్సే మళ్ళీ రాదే-
సీటు ఖాళీ బుక్ చెయ్యండి
చక్కని కన్నె దక్కదు గాదా, నా పెర్మిట్ మీకుంది, రండీ!
అహాహా కాఫీ తాగేటంత-శక్తైనా లేని చిన్నాళ్ళే
ఒకసారి నన్ను కలిశారంటే-లిస్టు మీకే యిస్తానండీ-
బ్రహ్మచారినే-పెళ్ళిదారినే-తప్పక మీరుంచాలి
రండీ, జడవొద్దు-ఛాన్సే బలే మంచిది....
రండీ, జల్దీగా, రండీ, జడవొద్దు........

రచన - శ్రీ శ్రీ   నెం. 6   పాడినది- పి. బి. శ్రీనివాస్

మతిపోయె నీకై చెలీ ఓ చెలీ!
తపించెనె యెంచి నినే ఓచెలీ!
పడే బాధతోనే-సమాధానమైతే
తేగే దారము - పూలకాధారమా!
కనే సోయగాలు- పరాధీనమా?
ఏదీ ఓపలేనే చెలీ ఓచెలీ... ||మతి||
ప్రియా! భావసరసిమినే హంసలే!
సదా శోకతాపాలు-మది నుంచకే-
కృపా మందహాసం చెలీ ఆపకే...
సుధాపూర్ణరాగం అదే కౌగిలి.... ||మతి||

★